RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 312 పేజీలు - 09 శనివారం 04 అక్టోబర్ 2025

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

**తొలి అక్షరం/సూర్యాపేట,అక్టోబర్3:** తుంగతుర్తి మండలం బండరామారం వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైకు అదుపుతప్పి కిందపడటంతో.. బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలసులు సంఘటనా స్థలాని చేరుకున్నారు. అనంతరం ఘటనా స్థలాన్ని పరశీలించారు. మృతి చెందిన వారిని తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామానికి చెందిన వేముల నాగరాజు (26), వేముల కార్తీక్ (24)గా గుర్తించారు. మృతులిద్దరు అన్నదమ్ములుగా పోలీసులు చెప్పారు. నాగరాజు హైదరాబాద్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తిలో అమ్మమ్మ ఇంటికి దసరాకు వచ్చి తిరిగి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో జరిగినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అన్నదమ్ముల మృతితో మాలిపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.




## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్

అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గదద్దని హితవు


2లో

## అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

- ప్రశంసిస్తూ రాష్ట్రపతి ముర్ము ప్రకటన


2లో




## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

- ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 03:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు మిగతా2లో...

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సీఎం రేవంత్

- స్వాగతం పలికిన నేతలు... జమ్మి పూజలో పాల్గొన్న సిఎం



**తొలి అక్షరం/నాగర్ కర్నూల్,అక్టోబర్ 3:** దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై మిగతా2లో...



## పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం

ప్రపంచపటంలో పేరు లేకుండా చేస్తాం

ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక


**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 03:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, మిగతా2లో...

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

- కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
- ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 03:** వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యానాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని మిగతా2లో...



## హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

విద్య, వ్యాపార రంగాల్లో జైనుల కీలకపాత్ర

కీలక వ్యాఖ్యలు చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్3:** విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో మిగతా2లో...

## కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వం

రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీల సభల నిషేధం

మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు



**తొలి అక్షరం/చెన్నై, అక్టోబర్ 03:** తమిళనాడు లోని కరూర్ లో సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుకు మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు ఆదేశించింది. ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించేంత వరకూ రాష్ట్ర, జాతీయ హైవేల వెంబడి రాజకీయ పార్టీల ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించింది. విజయ్ మిగతా2లో...

## 103 మంది మావోయిస్టులు లొంగుబాటు


2లో

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

జిఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం

కాంగ్రెస్ పాలనపై కెటిఆర్ విమర్శలు




**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 03:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని మిగతా2లో...

# మారుతున్న కాలనుగుణంగా కొత్త చట్టాలు

● కీలకం కానున్న రానున్న మూడేళ్లు ● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి




**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 03:** మారుతున్న సమాజానికి అనుగుణంగా చట్టాలు తీసుకుని వచ్చే ఆలోచనలో ప్రధాని మోడీ ఉన్నారని, పాతచట్టాలకు పాతరేయాల్సి ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంకా బ్రిటిష్ కాలం నాటి చట్టాలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని మిగతా2లో...

# రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

**తొలి అక్షరం/మాస్కో, అక్టోబర్ 03:**రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

## అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 03:** హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ప్రశంసించారు. సోదరభావాన్ని పెంపొందించే వేడుక 'అలయ్ బలయ్' అని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. హైదరాబాద్‌లో నేడు ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశమిచ్చారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింప జేయడానికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు. ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్నివర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తోంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

# పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్స్‌లెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

(మొదటి పేజీ తరువాయి)

ర్యాలీలో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ భారతీయ జనతా పార్టీ నేత ఉమా ఆనందన్ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. టీవీకే నేతలు ముందస్తు బెయిలు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను జస్టిస్ సెంథిల్ కుమార్ రిజర్వ్ చేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొజీజర్లు ఖరారు చేసేంతవరకూ రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు, కార్యక్రమాలు నిర్వహించకుండా హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించింది. కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. మధురై హైకోర్టు బెంచ్‌ను ఆశ్రయించాలని సూచించింది. తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. నమక్కల్ ఎస్పీ కూడా ఇందులో ఉంటారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను తక్షణం సిట్‌కు అప్పగించాలని ఆదేశించింది హైకోర్టు. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పైనా తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. నేపాల్‌లో జరిగిన తరహాలో రివల్యూషన్‌ను తమ పార్టీ తీసుకురానున్నట్టు పేర్కొంటూ టీవీకే నేత ఆధవ్ అర్జున్ చేసిన ట్వీట్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. తన ట్వీట్‌ను ఆధవ్ అర్జున్ ఆ తర్వాత తొలగించారు.

# 103 మంది మావోయిస్టులు లొంగుబాటు

**తొలి అక్షరం/చత్తీస్‌గఢ్: అక్టోబర్ 03:** గాంధీజయంతి రోజున చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుమారు 103 మంది మావోయిస్టులు ఆయుధాలు వదలి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. రాష్ట్రప్రభుత్వం ఆదేశాలతో బీజాపూర్ జిల్లాలోని పోలీసు, పారామిలటరీ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన పూనా మర్గం అనే కార్యక్రమంలో భాగంగా వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు సమర్పించి లొంగిపోయారు. ఈ పూనా మార్గం అనే కార్యక్రమం కింద తొంగిపోయిన మావోయిస్టుకు ప్రభుత్వం తక్షణ సహాయం అందజేసి వారు కొత్త జీవితం సాగించేందుకు దోహదపడుతోంది.ఈ కార్యక్రమం కింద ప్రస్తుతం లొంగిపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తక్షణ సాయంగా కింద రూ.50,000 చెక్కును అందించింది. అయితే ప్రస్తుతం లొంగిపోయిన వారిలో సుమారు 90 మందికిపై రూ. రూ.1.06 కోట్ల రివార్డు ఉన్నట్టు తెలుస్తోంది. వీరిలో చాలా మంది మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోయి, సంస్థలో అంతర్గత విభేదాలు, ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతోనే లొంగిపోయినట్టు అధికారులు తెలిపారు.

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయ లక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం. ÷రిళిట మైసమ్మ అమ్మవారి దర్శనం అనంతరం దసరా వేడుకల్లో భాగంగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.

# హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్‌గా ఆయన అభివర్ణించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, యోగా గురువు రాందేవ్ బాబా తదితరులు హాజరయ్యారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్,రామచంద్రారవు తదితరులు స్వాగతం పలికారు.


# మారుతున్న కాలనుగుణంగా కొత్త చట్టాలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక సంస్కరణలు తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆ పార్టీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కె.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. అర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశంచేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలంటే అందరం కలిసికట్టుగా పని చేయాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కాలం చెల్లిన చట్టాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రద్దు చేశారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ విజనరీ లీడర్ కాబట్టి వేగంగా స్పందిస్తున్నారని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో దీపావళి వెలుగులను పేదల ఇళ్లల్లో మోదీ నింపుతున్నారని వివరించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ÷ర్ అయ్యారు. స్వదేశీ వస్తువుల వినియోగించడం ద్వారా.. భారతదేశ ఆదాయం ఇతర దేశాలకు వెళ్లకుండా ఉంటుందని వెల్లడించారు. దీని ద్వారా పెట్టుబడులు పెరుగుతాయని... ఇతరులకు ఉపాధి కలుగుతోందని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం దక్కాలని గత చట్టాలను రద్దు చేసి.. భారత న్యాయ సంహిత చట్టాలను మోదీ సర్కార్ తెచ్చిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. హైదరాబాద్ నడి రోడ్డుపై గతంలో ఓ న్యాయవాది దంపతులను నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు వేసిన వాళ్లను వెనక్కి తీసుకోకపోతే హత్య చేశారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు ప్రస్తుతం జరుగుతోందని వివరించారు. న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు దేశంలో రావాలని రాంచందర్ రావు ఆకాంక్షించారు.

# మద్యం విక్రయాలకు దసరా కిక్కు

- పండగతో భారీగా అమ్మకాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 3:** తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. దసరా కిక్కు ఇచ్చింది. అక్టోబర్ 2న దసరా రావడంతో ముందస్తుగానే 30, 1 తేదీల్లో భారగా మద్యం విక్రాయలు జరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు.. రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే 7శాతానికిపైగా మద్యం విక్రయాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి పెరిగింది.

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

# బాపూఘాట్ వద్ద గాంధీ జయంతి వేడుకలు

**- నివళి అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 3:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు.

# అందుబాటులోకి ఫలక్‌నుమా ఆర్వోబి

**- మేయర్‌తో కలసి ప్రారంభించిన మంత్రి పొన్నం**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 3:** హైదరాబాద్ నగరంలో మరో వంతెన అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా ఆర్వోబీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రూ. 52.03 కోట్లతో ఫలక్‌నుమా ఆర్వోబీని ప్రభుత్వం నిర్మించింది. కార్యక్రమంలో ఎంపీ అసదుద్దీన్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో, హైదరాబాద్‌లోని పాతబస్తీ వాసుల ట్రాఫిక్ కష్టాలను తీరుస్తూ ఫలక్‌నుమా రోడ్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా రైల్వే ట్రాక్‌పై ఇదివరకు ఉన్న పాత బ్రిడ్జి ఇరుకుగా మారడం, దానిపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరగడంతో జీహెచ్ఎంసీ దీనికి సమాంతరంగా కొత్తగా మరో బ్రిడ్జిని నిర్మించింది. రూ. 52 కోట్ల 3 లక్షల వ్యయంతో, 360 మీటర్ల పొడవుతో రెండు లైన్లుగా ఈ కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. మొదట నిర్మించిన ఆర్ఓబీ కేవలం రెండు లైన్లు మాత్రమే ఉండడంతో ఏర్పడే ట్రాఫిక్ జామ్‌లను తగ్గించేందుకు బల్దియా ఈ రెండు కొత్త లైన్లను నిర్మించింది. ఈ బ్రిడ్జిని ప్రారంభించడంతో, కొంతకాలంగా ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణ గుట్టతో సహా ఇతర ప్రాంతాలకు వెళ్లే పాతబస్తీ ప్రయాణికులకు ఊరట లభించింది. ఫలక్‌నుమా కరెంట్ ఆఫీస్ నుంచి కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి వల్ల చాంద్రాయణ గుట్ట జంక్షన్ నుంచి ఫలక్ నుమా బస్ డిపో వరకు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# వివక్షతను నిర్మూలించడమే కేవీపీఎస్ లక్ష్యం





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 3:** సమాజంలో వివక్షతను నిర్మూలించడమే కుల వివక్షతన వ్యతిరేక పోరాట లక్ష్యమని ఆ సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి అన్నారు. జిల్లా కేంద్రం గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 28వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో తొలుత జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ అంటరానితనం దళితులపై దాడులు అత్యాచారాలు హత్యలు అరికట్టేందుకు సామాజిక ఆర్థిక సమానత్వ సాధన కుల వివక్ష నిర్మూలనకై 1998 అక్టోబర్ 2న కెవిపిఎస్ ఏర్పడిందని వారన్నారు కెవిపిఎస్ లక్ష్యాల కోసం పనిచేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సంఘం ఏర్పడిన ఏర్పడినప్పటికీ లేక పోరాటాల నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు కుల వివక్షపై సమగ్ర అధ్యయనం చేయడానికి ఉమ్మడి రాష్ట్రంలో నాడు సుమారు 3000 గ్రామాల్లో వందలాదిమంది కార్యకర్తలతో సర్వేలు నిర్వహించింది కుల వివక్ష రూపాలను గుర్తించడం సమస్యలను వెలికిపీయడం వాటి నిర్మూలనకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కెవిపిఎస్ దశల వారి పోరాటాల నిర్వహించిందని అన్నారు. దళితులను అభ్యుదయ శక్తులను ఐక్యం చేసి కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్వహించింది కేవలం కుల వివక్షనే కాక అంతరాన్ని తనం ఆధిపత్యం ఏ రూపంలో ఉన్న ఏ కులంలో ఉన్న వాటి వ్యతిరేకంగా కేవీపీఎస్ పోరాడింది అన్నారు. కుల నిర్మూలన జరగాలని భావించే ప్రతి ఒక్కరిని కెవిపిఎస్ ఆహ్వానిస్తుంది ఏ రాజకీయ పార్టీలు ఉన్న కుల వివక్ష నిర్మూలనకు కలిసి రావాలని కోరుతుంది ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో మతంతో సంబంధం లేకుండా దళితులందరికీ రిజర్వేషన్లు ఇవ్వాలని పోరాడుతుంది కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తుంది అనేక ఆదర్శ వివాహాలు జరిపించింది సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో సమానత్వం కోసం నిరంతర కృషి చేస్తూనే ఉంది అన్నారు. ప్రత్యేకించి నేడు కెవిపిఎస్ 28 ఏళ్లలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అక్టోబర్ 2 నుండి 8 వరకు సామాజిక ఉద్యమ ప్రస్థాన వేడుకలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తుంది భవిష్యత్తులో రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి సామాజిక న్యాయం సాధించడానికి సామాజిక అభ్యుదయ లౌకిక శక్తులతో కెవిపిఎస్ కలిసి పనిచేస్తుంది ఆ లక్ష్యాల సాధనకు ముందుకు సాగుతుంది సామాజిక ఉద్యమాలు సమరశీలంగా పోరాడుతూ ప్రత్యామ్నాయ విధానాలను దళితులు సమగ్ర అభివృద్ధి సాధికారత కోసం పాలకవర్గాలపై నిత్యం పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రిటైర్డ్ అధికారి రాములు ఎస్.కె యూసఫ్ మేస్త్రి మందుల మహేందర్ శేషం ప్రశాంత్ అల్వాల ఆనంద్.దైద సురేందర్ మచ్చ వెంకన్న చేపూరి గణేష్ పులిపాక నాగరాజు బేతమల్ల వెంకటాద్రి పడిశాల కుమార్ నరేష్ లాలు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో గాంధీ జయంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజున జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహం వద్ద శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, యాస గోవర్ధన్ రెడ్డి,పంజాల మధు,పంజాల వివేకానంద, పంజాల రాజు,నాతి వినయ్, ఎలగందుల సాయి,మరాఠీ శివ, ఎండీ యూనుస్,నంగునూరి శివ, పంజాల మణికంఠ,చేపూరి సోమేశ్వర్ సాయి,లోడి మణికంఠ, మరాఠీ దుర్గ రాజు,లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మునికి నివాళులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున జాతి పిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పొలిశెట్టి నర్సయ్య ఆధ్వర్యంలో మండల ఆర్య వైశ్య సంఘం నాయకులు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తాజామాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా,పట్టణ అధ్యక్షులు మురారిశెట్టి మల్లేశం,కార్యదర్శి గందె సత్యనారాయణ, శంభులింగేశ్వర దేవస్థాన చైర్మన్ మురారిశెట్టి సురేష్,సభ్యులు మురారిశెట్టి నాగయ్య,కొడిత్యాల సోమయ్య,దాచ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సత్యం - అహింస మార్గదర్శి గాంధీకి కుమ్మరి సంఘం నివాళి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:**జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద ఆలేరు మండల కుమ్మరి సంఘం మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి మనీ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం,అహింస మార్గాలు ప్రపంచానికే మార్గదర్శకమని,ఆయన సిద్ధాంతాలు నేటికీ సమాజానికి అవసరమని పేర్కొన్నారు. యువత గాంధీ ఆలోచనలను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రతి ఒక్కరూ సమాజంలో శాంతి,ఐక్యత నెలకొల్పగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి పరమేశ్వర్,మండల సభ్యులు గంగాధరి మహేందర్,శ్రావణ్ కుమార్,శనిగరం హరీష్,సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి పరమేష్,సాగర్,చందు తదితరులు పాల్గొని,గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# గాంధీ మార్గంలోనే ప్రజలకు సేవలందించాలి: ఎస్డిపిఓ తిరుపతిరావు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 3:** గాంధీమాత్ముడు సూచించిన మార్గంలోనే పోలీస్ లు ప్రజలకు సేవలు అందించాలని మహబూబాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తిరుపతిరావు తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీచిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని, గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. దేశ పౌరులు,గాంధేయ మార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఐ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన

- పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్
- 108 మంది మహిళలతో కుంకుమార్చన పూజ..పులిహోర దాతగా సమ్మి



**తొలి అక్షరం/కేసముద్రం అక్టోబర్ 03:** కేసముద్రం మండలం ఉప్పర పల్లి గ్రామంలో 11 సంవత్సరాలుగా అమ్మవారిని ప్రతిష్టాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నటువంటి క్రమంలో శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ ఆహ్వానంమేరకు 60 మంది కమిటీ సభ్యుల తో కలిసి దూర్గామాత దేవి కుంకుమార్చన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్..అదేవిధంగా అమ్మవారి వద్ద ప్రతీ సంవత్సరం గ్రామం లో ప్రతీ ఇంటికి అందేలా పులిహోర దాతగా మాటిచ్చి ఇచ్చిన మాట ప్రకారం వ్యవహరిస్తున్నారు..కుంకుమార్చన పూజ అనంతరం సమ్మిగౌడ్ చేతుల మీదుగా లక్కీ డ్రా తియ్యగా విజేతలుగా నిలిచిన నల్లగొండ కవిత,ఆవుల వరమ్మ, సోమ అశ్వినిలకు చీరలు అందజేయగా, జెనిగల మనీషా కి వెండి కాయిన్ అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ...ఆ దుర్గామాత తల్లి 108 మంది అక్కా,చెల్లెళ్ళతో కూడిన కుంకుమార్చన ప్రత్యేక పూజలో పాల్గొనే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాత కు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి ఉప్పరపల్లి గ్రామాన్ని, గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ...ప్రతీ సంవత్సరం ఏదో ఒక రూపంలో మాకు దాతగా అండగా నిలుస్తూ మా ఆహ్వానం మేరకు కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు..వీరితో ఈ సంవత్సరం పాటు ఏర్పుల సునీతా - కుమారస్వామి దంపతులు కుంకుమ అర్చన పూజ ధాత గా నిలిచారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జీజుల సందీప్,ప్రశాంత్,రాజు, రంజిత్,నవీన్,యశ్వంత్,స్వామి, రమేష్,రాకేష్, వెంకట్ రెడ్డి,యాకన్న, రవిశంకర్,జేషి,రాణా ప్రతాప్,యాకన్నా, సంతోష్, యాకాంబరం, నరేష్,మధుకర్, మోహన్,శ్రీనాథ్,నవీన్, శివ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఔషధాలు అందించండి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- గ్రీన్ ఇండియా ఫార్మసీ ప్రారంభం



**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 03:** షాద్ నగర్ పట్టణ కేంద్రంలో నీ ఫార్మసీ నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీన్ ఇండియా ఫార్మసీకి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుభారంభం చేశారు. సంతోష్ నాయక్, నరేశ్ నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఫార్మసీని శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలకు నాణ్యమైన, విశ్వసనీయమైన ఔషధాలు అందించడం సమాజానికి చేసిన నిజమైన సేవ. ప్రస్తుతం మార్కెట్లో నకిలీ మందులు, అధ్వాన్నమైన ఔషధాలు విస్తరిస్తున్న నేపథ్యంలో, ఇలాంటి నమ్మకమైన ఫార్మసీలు ప్రజలకు ఆదరణ కలిగిస్తాయని అన్నారు.అలాగే ఆయన ఫార్మసీ నిర్వాహకులకు సూచిస్తూ..లాభం కోసం కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన మందులు సరసమైన ధరలకు అందించాలి. వైద్యులు సూచించిన అసలు ఔషధాలు మాత్రమే అందించడం ద్వారా మీరు ప్రజల విశ్వాసాన్ని సంపాదించవచ్చు అన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరుతూ, ఫార్మసీ నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దామోదర్ రెడ్డి మృతి పార్టీకి తీరంలోటు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 3:** రాంరెడ్డి దామోదర్ రెడ్డి అకాల మృతి పార్టీకి తీరని లోటని పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతిచెందగా గురువారం పార్లమెంటు సభ్యులు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వారి నివాసంలో పార్థివ దేహానికి సందర్శించి పూలమాలలు వేసి నవాళులర్పించారు.బలరాం నాయక్ మాట్లాడుతూ...దామోదర్ రెడ్డి మరణం అత్యంత భాదాకరం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజల శ్రేయస్సుకోసం అహర్నిశలు కృషి చేస్తూ, సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు,అభిమానులకు, శ్రేయోభిలాషులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# దంతాలపల్లిలో ఘనంగా దసరా వేడుకలు రావణ వధ

**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 3 :** మండల కేంద్రంతో పాటు దాట్ల బొట్లడ పెద్ద ముప్పారం గ్రామాల్లో గురువారం దసరా పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు నడుమ చర్యలు తీసుకున్నారు. పలువురు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత సమావేశం



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 3:** మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ గార్డెన్ లో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేశారు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు రానున్న సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి ఎమ్మెల్యే గారికి పంపించనున్నట్లు మండల పార్టీ బాధ్యులు బట్టు నాయక్ పేర్కొన్నారు. నాయకులు పున్నోటి బాలాజీ తాజా మాజీ సర్పంచ్ కోమినేని రవీందర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం: మాజీ ఎంపీపీ



**తొలి అక్షరం/వలిగొండ అక్టోబర్, 3:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో ఇటీవల మరణించిన ఎర్రగుట్ట, తల్లి ఎర్ర కమలమ్మ మరణించడం జరిగింది, వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన మాజీ ఎంపీపీ చిట్టె డి జనార్దన్ రెడ్డి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, సింగల్ విండో డైరెక్టర్ ఆవులస్వామి, అరూరు గౌడ సంఘం అధ్యక్షుడు కళ్లెం బాలశంకర్, కళ్లెంఅంజయ్య, ఎర్ర రాములు, నల్ల రాములు, మాటూరు మొగులయ్య,, మారగొని శ్రీను, ఎర్ర నరసింహ, ఆముదం గణేష్, ఎర్ర మచ్చ గిరి, పాండాల సతీష్, తదితరులు పాల్గొన్నారు,.

# చౌటుప్పల్‌లో మాజీమంత్రి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఏఎంసీ వైఎస్ చైర్మన్ ఆకుల ఇంద్రాసేనా రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:**మాజీ మంత్రి టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థిహ దేహానికి చౌటుప్పల్‌లో పూలమాల వేసి నివాళులు అర్పించిన చౌటుప్పల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా ఫిషర్ చైర్మన్ పాశం సంజయ్ బాబు (టీపీసీసీ) జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్.



## మలిశెట్టి నర్సమ్మ కుటుంబానికి బియ్యం విరాళం

### చీన్య తండా సర్పంచ్ అరుణ హరిచంద్ 50 కేజీలు



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 3:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని అయ్యగారిపల్లి: ఇటీవల మలిశెట్టి నర్సమ్మ మరణం కారణంగా అనాధలైన వారి కుటుంబాలను సానుకూలంగా ఆదరించడానికి చీన్య తండా సర్పంచ్ అరుణ హరిచంద్ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అయ్యగారిపల్లి సర్పంచ్ మామిడి శోభన్ రాము, తండా సర్పంచ్ బానోతు రామన్న, ఎంపీటీసీ మాలోత్ మంజుల మంగ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మామిడి భద్రయ్య, కార్యదర్శి మలిశెట్టి రవి, తొర్రూర్ మార్కెట్ డైరెక్టర్ రవి నాయక్, మలిశెట్టి శ్యామ్, మార్క్ యాకన్న, కొంత వెంకన్న, మామిడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు..

## మలిశెట్టి నర్సమ్మ మన్మలకు లయన్స్ క్లబ్ ఆర్థిక సాయం



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 3:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని అయ్యగారిపల్లి లో మలిశెట్టి నర్సమ్మ గారు మరణించినందున అనాధలుగా మారిన వారి మనమలు వారికోసం అపన్న హస్తాన్ని అందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం అధ్యక్షులు మామిడి అశోక్ గారు 5016/రూ లు అందించడం జరిగింది వారి మనుమలు మలిశెట్టి శ్రీను, యాకన్నా లు. ఈ కార్యక్రమంలో అయ్యగారి పల్లి సర్పంచ్ మామిడి శోభన్ చీన్య తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ గారు రాము తండా సర్పంచ్ బానోతు రామన్న ఎంపీటీసీ మాలోత్ మంజుల మంగ్య BRSగ్రామ అధ్యక్షులు మామిడి భద్రయ్య కార్యదర్శి మలిశెట్టి రవి బొర్ర శ్రీనివాస్ బొల్లు సంపత్ మలిశెట్టి శివరాజు గారుతొర్రూర్ మార్కెట్ డైరెక్టర్ రవి నాయక్ మలిశెట్టి శ్యామ్ మార్క్ యాకన్న కొంత వెంకన్న మామిడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు


## అభిరుద్ధి ప్రదాత రైతుబంధావుడు: ఎమ్మెల్యే కుంభం





**తొలి అక్షరం:వలిగొండ, అక్టోబర్, 03:** రైతు కలలను సహకారం చేస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈరోజు బునాదిగానీ కాల్వ ద్వారా నిండిన మూడు చెరువులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆ చెరువుల వద్ద రైతులతో కలిసి పూజలో పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి మిగతా కాల్వలు కూడా తొందరగా పూర్తి చేసి భువనగిరి నియోజక వర్గం సస్యశ్యామలం చేస్తా అని హామీ ఇచ్చారు... రెడ్ల రేపాక పైల్వాన్ పురం చెరువులు మెత్తటి దుంకడం వలన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, మాజీ సర్పంచ్ బోళ్ల శీను, మాజీ ఎంపీపీ నూతి రమేష్, బత్తిని లింగయ్య, కొండూరు భాస్కర్, కొండూరు సాయి, బత్తిని వరుణ్, కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

## అక్టోబరు 02న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** జైజవాన్, జైకిసాన్' ఈ నినాదం వినగానే మనకు గుర్తు వచ్చేది లాల్ బహదూర్ శాస్త్రి ,ప్రధానమంత్రిగా ఉండి కనీసం "సొంతిల్లు" కూడా ఎర్పరచుకొని నిరాడంబరుడు, నిస్వార్థపరుడులాల్ బహదూర్ శాస్త్రి. అక్టోబర్ 2" లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారికి జోహార్లు..!జై హింద్. ..!! జై జవాన్!! జై కిసాన్....!!

## నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** భారత జాతిపిత స్వాతంత్ర సమర యోధులు బాపూజీ మహాత్మగాంధీ జయంతి సందర్భంగా నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో హైస్కూల్ ఆవరణలో గల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,మాజీ డైరెక్టర్ ముద్దసాని సిద్ధులు,నేతాజి యువజన మండలి మాజీ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్,సభ్యులు బూడిద శేఖర్,ఎలగందుల లక్ష్మణ్,చిత్తర్ల అనిల్ గౌడ్,బత్తిని ప్రదీప్ గౌడ్,గడ్డం నరేష్ గౌడ్,గుండె గాని కిరణ్ గౌడ్,లోడి క్రాంతి గౌడ్, మాటూరి గణేష్,పారుపల్లి ప్రణయ్,యాస సుభాష్ రెడ్డి,గట్టు విశాల్,గడ్డం సతీష్ గౌడ్,నాతి మల్లికార్జున్ గౌడ్,లోడి వినోద్, గడ్డం సాయిరాం,చెరుకు వెంకటేశ్వర్లు,నాతి వినయ్,యాస మహేష్,కోల అఖిల్,మాద నరేష్, గుండెగానే వినయ్,తవిటి నాగార్జున,కట్టెకోల లక్ష్మణ్ , బండారు సాయి కుమార్,యాస రాజు,దీగోజు భరత్,పంజల శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య గాంధీ విగ్రహ నిర్వహణ అధ్యక్షుడు చింతకింది రామానుజం మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాధపాక నాగరాజు పట్టణ కార్యదర్శి సరాబు సంతోష్ పట్టణ ఉపాధ్యక్షుడు బింగి రవి యువజన విభాగం సెక్రటరీ జనరల్ జింకల భరత్ విద్యార్థి విభాగం అధ్యక్షులు మాణిక్యాల ఈశ్వర్ టింకు ఎండి ఫయాజ్ మహేంద్ర యువసేన అధ్యక్షుడు జూకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ సందర్భంగా అవినీతిని అంతం చేద్దామని ప్రతిజ్ఞ చేద్దాం

### అవినీతి నిర్మూలన ఐక్యవేదిక వ్యవస్థాపకులు బండారు నరసింహ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శు భాకాంక్షలు తెలియజేస్తున్న అవినీతి నిర్మూలన ఐక్యవేదిక వ్యవస్థాపకులు రాష్ట్ర నాయకులు బండారు నరసింహ రెడ్డి. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకొని నిజాయితీగా పని చేస్తున్న రాజకీయ నాయకులకు అధికారులకు సెల్యూట్ చేద్దాం. ఇదే సందర్భంలో అవినీతికి పాల్పడుతున్న రాజకీయ నాయకులు కానీ అధికారులను కానీ వదిలిపెట్టవద్దు. అవినీతి పరులను ఏసీబీకి పట్టిద్దాం పేద ప్రజలు పేద రైతులు ఎక్కువగా అధికారుల అవినీతికి బలి అవుతున్నారు దీనిని వ్యతిరేకిద్దాం. గురువారం రోజు దసరా పండుగ సందర్భంగా అందరం ప్రతిజ్ఞ చేద్దాం. అవినీతిని అంతం చేద్దాం అందరం కలిసి అంటున్న అవినీతి నిర్మూలన ఐక్యవేదిక వ్యవస్థాపకులు బండారు నరసింహ రెడ్డి.

## దసరా ఉత్సవాల్లో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు, గ్రామస్తులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున దసరా పండగ సందర్భంగా మండల కేంద్రంలో అఖిలపక్షం నాయకులు గ్రామస్తులు దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెసు పార్టీ, బిజెపి, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, బిఎస్పీ అఖిలపక్షం నాయకులు ప్రజలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ, సాంప్రదాయ పండుగలు ప్రజలను ఐక్యంగా కట్టిపడేస్తాయని అన్నారు. ప్రతి ఇంటా శ్రేయస్సు, ఆనందం నిండాలని దసరా పండుగ సందర్భంగా జమ్మిచెట్టు దసరా దేవి(దుర్గదేవి)ఆశీస్సులు కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు ఎంత ఖర్చు పెట్టాలి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల ఖర్చు పరిమితిని ఎలక్షన్ కమిషన్ ప్రకటించింది. జెడ్పిటిసి అభ్యర్థి రూ 4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి రూ 1, 50 లక్షల వ్యయ పరిమితి ఉంది. అభ్యర్థులు పోటీ చేసే ప్రాంతంలో రాజకీయ పార్టీలు చేసే ఖర్చు కూడా అభ్యర్థి ఖాతాలోనే జమవుతుంది. సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి 2011 జనాభా లెక్కల ప్రకారం 5వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామపంచాయతీకి రూ 2,50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థి రూ 50 వేలు, 5వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి రూ 1,50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థి రూ 30 వేలు వ్యయం చేయడానికి పరిమితి ఉంది. జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థులు 45 రోజుల్లో తమ ఎన్నికల ఖర్చుల తుది నివేదికలు సంబంధిత అధికారికి సమర్పించాలి. ఎన్నికల వ్యయ ఖర్చులు సమర్పించినట్లయితే గగెలిచిన పదవి కోల్పోవడంతో పాటు,పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మూడేళ్లపాటు ఎన్నికల్లో పోటీకి అనార్హులవుతారు.

## చౌటుప్పల్ రాజీవ్ స్మారక భవనంలో గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఉన్న రాజీవ్ స్మారక్ భవనంలో మాత్మ గాంధీ జయంతి మరియు లాల్ బహాదుర్ శాస్త్రి జయంతి సందర్భంగా చిత్రపటానికి మరియు గాంధీ పార్క్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖయ్యూం, కార్యవర్గ సభ్యులు నల్ల నరసింహ,చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగదాల రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్.కె జానీ బాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామకూరి రాజయ్య,ఆవుల యేసు,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, మున్సిపల్ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊదరి యాదయ్య,బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మోత్కుర్ చౌరస్తాలో కీ శే రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించిన కాంగ్రెసు నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. బుధవారం రాత్రి మాజీ మంత్రి కీ శే రాంరెడ్డి దామోదర్ రెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వారి మృతికి సంతాపంగా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వారి చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## సొంత ఊరిలో దసరా వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దసరా పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఆయుధపూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం సైదాపూర్ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత వాహన పూజ కార్యక్రమం ముగించుకొని సైదాపూర్ గ్రామంలోని జమ్మి చెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. మరోసారి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## చౌటుప్పల్ శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో వైభవంగా విజయదశమి వేడుకలు శమీ పూజ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో విజయదశమి సందర్భంగా శమీ పూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు శమీ పూజలో పాల్గొన్నారు. అనంతరం దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిల్లా మురళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గుర్రం వెంకటేశం,వర్కాల రవి, తొర్పునూరు నరసింహ,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్,మొగుధాల రమేష్ గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి,చింతల రవీందర్ రెడ్డి,నాగరాజు, మునుకుంట్ల సత్యనారాయణ, చింతకింది అంజయ్య,తాడూరి పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## అలాయ్ బలాయ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** మాజీ గవర్నర్,మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ నిర్వహించిన అలాయ్ బలాయ్ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. దసరా పండుగ అనంతరం ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నేతలు,ప్రముఖులు,సాంస్కృతిక రంగ ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సమాజంలో సామరస్యాన్ని,ఐక్యతను ప్రతిబింబించే అలాయ్ బలాయ్ ద్వారా తెలంగాణ సాంప్రదాయాల వైభవం మరింతగా వెలుగులోకి వస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు దత్తాత్రేయకి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా కొనసాగాలని ఆకాంక్షించారు.

# బాల్యమిత్రులు బాల్యంని గుర్తు చేస్తూ మాట్లాడిన 1999-2000 పదవ తరగతి బ్యాచ్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:**బాల్యమిత్రులు బాల్యంనీ గుర్తు చేస్తూ మాట్లాడుకుంటూ..చాలా సంతోషంగా ఉంది.అ ఆ ల నుంచి పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులంతా దసరా పండుగ తరువాత వేములకొండ గుట్టలో పిల్ల దసరా సందర్భంగా హాజరు అయి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ అలై బలై పార్టీలో నాడు చదివి నేడు పలు రంగాల్లో స్థిరపడిన విద్యార్థులంతా కార్యక్రమానికి తరలివచ్చారు. అందరి ఆత్మీయ పలకరింపులతో సందడి వాతావరణము నెలకొంది. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఆటపాటలతో సందడి చేశారు. ఆనాటి గురువులైన ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి స్కూల్ లో 25 సంవత్సరాలు చదివి పూర్తి చేసుకున్న తరువాత 1999–2000 బ్యాచ్ విద్యార్థులు వేములకొండ గుట్టలో శుక్రవారం బాల్య మిత్రులు అందరూ ఆత్మీయ సమావేశం ఏర్పాటు సందర్భంగా కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఒక దసరా, దీపావళి,సంక్రాంతి, ఒక బర్త్ డే,మన ఇంట్లో పండుగ చేసుకుంటే అన్ని కలిపితే ఎంత ఆనందంగా ఉంటుందో అంతకు మించి ఈ రోజు 100 రేట్ల బాల్యంలోకి వెళ్లినంత ఆనందానిచ్చిందన్నారు.అందరు కలిసి సరదాగా అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరి అభిరుచులను ఒకరు పంచుకొంటూ అప్పటి అల్లరి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ మళ్ళీ అల్లరి చేస్తూ ఆటా పాటలతో గడిపిన ఆనందహేళ మళ్ళీ వస్తే బాగుండని నెమరు వేసారు.మా వయసు మరిచిపోయి బాల్యములోకి వెళ్లి వచ్చినట్లైంది అని ఈ ఆనంద సమయంలో అందరితో చిన్ననాటి స్నేహితులతో గడపడం ఎంతో అనుభూతి పొందామని ఈ కలయికతో మాన మిత్రుల కలయిక చాలా ఆనందాన్ని కలిగించిందని అన్నారు.ఎన్నో రోజులు గడిచినా అదే ఆ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువులతో మిత్రులతో ఆనందంగా గడిపిన క్షణాలు మాన యొక్క ఆయురారోగ్యాలను పొందేటిగా అనిపించింది.ప్రపంచంలో అన్నిటికన్నా గొప్పది స్నేహం అన్నది.ఎంతోమంది ప్రముఖులు వారి కవితలు ద్వారా గేయాల ద్వారా జానపదాల ద్వారా తెలియజేసినప్పటికీ స్వయంగా పొందే అనుభూతి వేరే విధంగా ఉంటుందని.శుక్రవారం రోజు మా కలయిక ద్వారా తెలిసింది.ఎన్నో రోజులు గడిచి అందరికీ వివాహాలై పిల్లాపాపలతో సంతోషంగా ఉండు సంసార సాగరాలు ఈదుతూ అలా స్నేహితులతో కలిసి కష్టసుఖాలను పంచుకోవడం ద్వారా జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కొనే శక్తిని పొందగలిగాం. మన అందరం ఎక్కడ వున్నా అందరం పిల్ల పాపాలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆర్థికంగా ఎదుగుతూ వుండాలని వేడుకొన్నారు..వివరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న,జంపాల సోమన్న, దంతురి భాస్కర్ గౌడ్, మదనాచారు,పలుసం రమేష్, తుంగ హరికృష్ణ,దొంతి యాదగిరి, తదితరులు పాల్గొని కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# మహాత్ముడి బాట యువతకు ఆదర్శం కావాలి: ఎమ్మెల్యే జీఎస్సార్



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని బుద్దారం గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సముపార్జనలో ముందుండి దేశాన్ని నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. ఇవాళ ఆయన 156వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భరత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి, అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆ మహాత్ముడు చూపిన బాట, ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలన్నారు. అప్పుడే మనం కలలు కంటున్న నవ భారత దేశం సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించరు. మనకు మనమే వాటిని కాపాడుకోవాలని గాంధీ చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మన ముందున్న కర్తవ్యమని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అహింస మార్గంలో స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు బాపూజీ

- న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్
- ఘనంగా మహాత్మా జయంతి వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 03:** దేశ స్వాతంత్ర సమూపార్జన లో ముందుండి దేశాన్ని నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ 156 వ జయంతి సందర్భంగా షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్వర్యంలో కుంగ్ ఫు విద్యార్థులతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ భారతజాతిని ఏకతాటి పై నడిపించి బ్రిటిష్ సామ్రాజ్యం పై శాంతి, అహింస లతో పోరాడి దేశానికి స్వాతంత్రం తెచ్చిన బాపూజీ చూపిన బాట, ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలని అప్పుడే మనం కలలు కంటున్న నవ భారత నిర్మాణం సాధ్యం అవుతుందని తెలిపారు.

# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు కాంగ్రెసు వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:**విజయదశమి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ దుర్గామాత దయవల్ల ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ,ఆయురారోగ్యాలతో మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 3:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణం నవరాత్రి శోభతో కళకళలాడింది. దుర్గమ్మ మండపం వద్ద శుక్రవారం జరిగిన మహా అన్నదాన కార్యక్రమం భక్తుల హృదయాలను హత్తుకుంది. ఈ కార్యక్రమం చాపల ఉమా శ్రీనివాస్ వారి ఆర్థిక సహకారంతో పాటు వద్దిరాజు సోదరుల సమగ్ర సహకారంతో ఏర్పాటైంది.వజినపెల్లి శ్రీధర్, వద్దిరాజు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, ఉమ, దీకొండ వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానంలో భక్తులు ఊరూరా తరలి వచ్చి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తజనసందోహం మధ్య అన్నదాన సేవ ఆధ్యాత్మికతను మరింత పెంచింది.

# అలాయ్ బలాయ్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది

**తెలంగాణ రాష్ట్ర మహిళా అభివృద్ధి సహకార సంఘం చైర్పరసన్ బంద్రు శోభారాణీ**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:**మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ నిర్వహించిన అలాయ్ బలాయ్ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా అనిపించింది. దసరా పండుగ అనంతరం ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా జరిగే ఈ కార్యక్రమంలో రాజకీయ,సామాజిక,సాంస్కృతిక రంగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం మన తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబిస్తుంది.ఈ అద్భుతమైన సంప్రదాయాన్ని కొనసాగిస్తూతరతరాలకు స్ఫూర్తినిచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షిస్తున్నాను.దత్తాత్రేయకి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలియజేసారు.

# ఘనంగా దసరా వేడుకలు





**తొలి అక్షరం/నరసింహుల పేట అక్టోబర్ 3:** డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఘనంగా దసరా వేడుకలు నిర్వహించారు నర్సింహల పేట మండల కేంద్రంలో గత పది సంవత్సరాల కాలం నుండి దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో దాతల సహకారంతో దసరా ఉత్సవాలను ఎంతో వైభవమేతంగా జరుపుతూ మండల ప్రజల మన్ననలు పొందుతూ ఘనంగా దసరా ఉత్సవాలు జరుపుతూన్నారు, ఈ దసరా ఉత్సవాలను కనులారా వీక్షించేందుకు మండలంలోని ప్రతి గ్రామం నుండి వందల సంఖ్యలో ప్రజలు పాల్గొని అమితానందం పొందుతారు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే జమ్మి పూజ, కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు, ఈ పూజా కార్యక్రమానికి కపిలగిరిపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలతో మేళతాళాల మధ్య పురవీధి సేవ చేసి జమ్మి పూజ చుట్టూ తిప్పుతూ సేవతీశారు, ఉత్సవాలలో భాగంగా , మహిళలు, బతుకమ్మ ఆటపాటలతో హెూరేత్తించారు, అనంతరం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా జమ్మి పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ వేముల జైపాల్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్. ఆలయఅర్చకులు నందనాచార్యులు. దేవేందర్ శర్మ. రాంబాబు మండల కేంద్రంలోని ప్రజలతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అబాల గోపాలం వరకు పాల్గొని ఆద్యంతం ప్రతి ఒక్కరు దసరా ఉత్సవాలను ఆస్వాదించారు అనంతరం రావణ వధ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత విగ్రహ దాత ఎర్ర వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గౌని యాదగిరి, ఉపాధ్యక్షులు ఆవుల మహేష్, కార్యదర్శి కాస యాకయ్య, దోమల యాక స్వామి, పైండ్ల అనిల్, కొమిరే యాక స్వామి, గౌరవ సలహాదారులు, ఎర్ర వెంకట్రాంనర్సయ్య, అనుమండ్ల వెంకటరెడ్డి, గుండాల బిక్షం, గౌరవాధ్యక్షులు, దాస రోజు నాగేశ్వర చారి, ఆకుతోట నరేష్, రేఖ అనిల్ కమిటీ సభ్యులు కొంపెల్లి నరేష్, ఎండి మై పాషా, పొన్నం సోమేశ్, శ్యామ కూరి శ్రీకాంత్, పొన్నం రఘు, నిమ్మల శ్రీను, ఎర్ర నితీష్, కడుదుల రాజు, మొదలగు వారు పాల్గొన్నారు

# అలాయ్ బలాయ్ కార్యక్రమంలో మంద కృష్ణకు సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:**మాజీ గవర్నర్,మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ ప్రతి సంవత్సరం నిర్వహించే అలాయ్ బలాయ్ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగని సన్మానించారు.

# దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్



**తొలి అక్షరం/గణపురం:** మండలం పరిధిలోని చెల్పూర్ మరియు బుద్దారం గ్రామాలలో దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు ప్రజలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ, సాంప్రదాయ పండుగలు ప్రజలను ఐక్యంగా కట్టిపడేస్తాయని అన్నారు. ప్రతి ఇంటా శ్రేయస్సు, ఆనందం నిండాలని దసరా దేవి ఆశీస్సులు కోరారు.

# కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు





**తొలి అక్షరం/ఘనపురం, సెప్టెంబర్–2:** కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో చీఫ్ ఇంజనీర్ చిట్టప్రగడ శ్రీప్రకాశ్ అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవ మార్గాలను స్మరించుకున్నారు.వివిధ యూనియన్ నాయకులు, ఇంజనీర్లు ఆర్టిజన్స్ ఉద్యోగులు పాల్గొన్నారు. గాంధీజీ ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం సర్వీస్ బిల్డింగ్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం ఉద్యోగులకు విశేష ప్రేరణనిచ్చింది అని పలికారు.

# ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ విధుల్లో చేరిన ఎస్సై కరుణాకర్

**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 3:**ఇనుగుర్తి మండల కేంద్రంలోని నూతన పోలీస్ స్టేషన్ విజయదశమి శుభదినాన (అక్టోబర్ 2) ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన ఎస్సై కరుణాకర్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే సెప్టెంబర్ 28న ఆయన చార్జ్ తీసుకోగా, విజయదశమి రోజున ప్రజా భద్రత కోసం విధుల్లోకి ప్రవేశించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ "ప్రజా భద్రత మా ప్రధాన కర్తవ్యం. ఇనుగుర్తి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం. చట్టవ్యవస్థను కాపాడుతూ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల సహకారం ఉంటే ఈ పోలీస్ స్టేషన్ ప్రజల నమ్మకానికి నిలువెత్తు ప్రతీక అవుతుంది" అని హామీ ఇచ్చారు. కొత్త పోలీస్ స్టేషన్ ప్రారంభం కావడంతో పాటు ఎస్సై విధుల్లో చేరడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, పోలీస్ విభాగానికి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.



## మీ సేవలు అమోఘం... తిరిగి ఐపీఎస్ సేవలకు రావడం అభినందనీయం

**- మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 03:**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలలో విశిష్ట సేవలు అందించి అభివృద్ధిని పరుగులు పెట్టించారు. నేడు మళ్ళీ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బిసి సేన అసెంబ్లీ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర అప్ప అన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో విశిష్ట సేవలు అందించడంలో ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనను కుటుంబ సభ్యులతో వకలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఘనంగా సత్కరించారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన పలువురు కాంగ్రెసు నేతలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని యాదగిరిగుట్టలో వారి నివాసంలో కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలపిన పలువురు ఆలేరు పట్టణ కాంగ్రెసు పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఎ ఎజాస్, కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి,నీలం పద్మ వెంకటస్వామి,12 వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్ 7వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల భాస్కర్,గడ్డమీది సాయినాథ్,కంసాని మహేష్, మరిగాడి సాయిరాం,తదితరులు పాల్గొన్నారు

## విజయదశమితో సర్వ విజయాలు సర్వ విజయాలు కలగాలి

**- ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన నిర్వాహకులు మహేష్**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 03:** తమ వ్యాపారం దినదిన అభివృద్ధి చెందుతూ విశిష్ట సేవలు అందించేలా నూతన సదుపాయాలను ఏర్పాటు చేశామని ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్, మహబూబ్నగర్ రోడ్డు, బజాజ్ షోరూం బిల్డింగ్ సెకండ్ ఫ్లోర్ నిర్వాహకుడు మహేష్ అన్నారు. దశమితో వ్యాపారంలో తమ దశ మారాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధర్మంపై ధర్మం గెలిచిన సందర్భంగా ఆయుధ పూజలు చేశారు. తమ స్వలాభం కోసమే ఎజెండాగా కాకుండా ప్రజల ఆరోగ్య ఫిట్నెస్ లో ఎన్నో సేవలను అందిస్తున్నామని స్పష్టం చేశారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరంగా మెరుగుపరుచుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చిరుమర్తి లింగయ్యకు దసరా శుభాకాంక్షలు

**తెలిపిన రామన్నపేట మైనార్టీ నాయకులు ముసబ్ ఓమైర్ ఎండి అంజద్**

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 3:** రామన్నపేట మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ క్రియాశీలక సభ్యులు మైనార్టీ నాయకులు దసరా సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను వారి నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన రామన్నపేట మండలం టిఆర్ఎస్ మైనార్టీ నాయకులుముసాబ్ ఓమైర్ ఎండి అంజద్



# ప్రమాదంలో ఉన్న వారిని కాపాడడం మా బాధ్యత..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**షాద్ నగర్ అసెంబ్లీకి లిమ్స్ ఆస్పత్రి ద్వారా నాలుగు ఉచిత అంబులెన్స్ సేవలు**

**బాధితులకు "గోల్డెన్ అవర్స్" ఎంతో ముఖ్యం**

**లిమ్స్ ఆసుపత్రి అధినేత రామరాజు వెల్లడి**

**షాద్ నగర్ నియోజకవర్గంలో 4 ఉమ్మడి మండలాలకు నాలుగు ఉచిత అంబులెన్సులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 03:** షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రమాదంలో ఉన్న వారికి వెంటనే వైద్య సాయం అందే విధంగా ఉచిత అంబులెన్స్ సేవలను శంషాబాద్ లింక్స్ ఆసుపత్రి యాజమాన్యం ఉచితంగా ఏర్పాటు చేసినట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విజయదశమి సందర్భంగా ఈ నాలుగు అంబులెన్సును ఆయన ప్రారంభించారు. లిమ్స్ ఆసుపత్రి నిర్వాహకుడు రామరాజు ఈ అంబులెన్స్ లకు దాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాలుగు అంబులెన్సును పూజారి కార్యక్రమాలు రవి శర్మ ద్వారా నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ మారుమూలన ప్రజలకు ఏ ఆరోగ్య కష్టం వచ్చినా వెంటనే అంబులెన్స్ వెళ్లి వారికి సేవలు అందించేలా వీటిని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి అత్యాధునిక వసతులతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటుందని, త్వరలో దీనిని అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ఉమ్మడి మండలాలైన కొందుర్గు, జిల్లేడు చౌదరిగుడా, కొత్తూరు, నందిగామలకు కలిపి రెండు అంబులెన్సులు, ఫరూక్ నగర్, కేశంపేట మండలాలకు మరో రెండు అంబులెన్సులు అందుబాటులో ఉంటాయని వివరించారు. రూపాయి ఖర్చు లేకుండా పేదలను ఈ అంబులెన్స్ ద్వారా ఎక్కడికైనా సరే వైద్య సేవలను నిమిత్తం తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నిర్వాహకుడు రామరాజు మాట్లాడుతూ వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలన్న ఎమ్మెల్యే ఆలోచనలకు ఆకర్షితుడినై తన వంతు సహకారాన్ని అందించానని వెల్లడించారు.ముఖ్యంగా ప్రమాద సమయంలో బాధితులకు ప్రాణ రక్షణగా నిలిచేందుకు గోల్డెన్ అవర్స్ ఉంటాయని అలాంటి విలువైన సమయాన్ని వృధా చేయకుండా అంబులెన్స్ ద్వారా సరైన వైద్య చికిత్స అందే విధంగా ఈ అంబులెన్సు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు మొదటి నుండి తాను సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా కాకముందు కూడా ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో కూడా ఎంతో మంది నిరుపేదలకు తమ లిమ్స్ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు అందించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఈ విధంగా వైద్యరూపంలో అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీం, ఖదీర్,సూర్య ప్రకాష్, ముబారక్ అలీ ఖాన్,రవితేజ ,జగదీష్,పెంటయ్య, అశోక్,రవికుమార్ ముదిరాజ్, రాజేందర్ రెడ్డి,మసూద్ ఖాన్,షఫీద్దీన్, జంగారి రవి, మాధువలు యాదవ్,బాల గంగాధర్ తిలక్,గంగమోని సత్తయ్య, దిలీప్, అర్జున్ లక్ష్మణ్ కిషోర్ యాదవ్ మహేందర్, శేఖర్,మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూలాలు మర్చిపోతే భవిష్యత్ ఉండదు..



**సనాతన ధర్మం శాశ్వతం**

**దేశం, సర్వమతాలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలి**

**ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, భగవద్గీత ప్రచారకులు శ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీ**

**దసరా రోజు అన్ని కుటుంబాలను ఒకేచోట కలపడం అభినందనీయం : జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్**

**ములుగులో వైభవంగా రావణ వధ**








**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 03:**భారతీయ మూలాలను మర్చిపోతే భవిష్యత్ ఉండదని, యుగాలు మారినా సనాతన ధర్మం శాశ్వతమని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, భగవద్గీత ప్రచారకులు శ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీ అన్నారు. భారతదేశంతోపాటు సర్వమతాలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. ధర్మజాగరణ ఉత్సవ సమితి అధ్యక్షుడు గండ్రకోట కుమార్ ఆధ్వర్యంలో విజయదశమిని పురస్కరించుకొని గురువారం నిర్వహించిన రావణాసురవధ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కూచిపూడి నృత్యాలు, జానపద గీతాలు, దేశభక్తి, సినీగీతాలు, మిమిక్రీతో ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హాజరైన రాధామనోహర్ స్వామీజీ మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి, పది దుర్గుణాలను మనోలో నుంచి పారదోలడానికి రావణాసురవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అధర్మంపై ధర్మం, అసత్యంపై సత్యం, తప్పు పై ఒప్పు విజయం సాధించిందన్నారు. సనాతన ధర్మంలో అందరూ బాగుండాలని కోరకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ, విజయదశమి లాంటి పండుగలు ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయన్నారు. దేశం కోసం, ధర్మం కోసం యువత పాటుపడాలని, దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసేవారిని వదిలేదన్నారు. ప్రతీ ఒక్కరూ శారీరక, మానసిక, ఆర్థిక, ఆధ్మాత్మిక, సామాజిక, రాజకీయ ఎదుగుదల సాధించాలని పిలుపునిచ్చారు. **వందేళ్ల ఆర్ఎస్ఎస్..** ప్రపంచంలోనే భారతదేశాన్ని గొప్పస్థానంలో నిలబెట్టిన మహనీయులను నిర్మాణం చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్ల పండుగను జరుపుకుటోందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రి, మహాత్మాగాంధీ, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు, చాకలి ఐలమ్మ, కొమురం భీం, రాణీ రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, అబ్దుల్ కలాం, బిస్మిల్లా ఖాన్, తదితర నేతలు పుట్టిన దేశంలో మనం ఉన్నామని, వారి వలె మన చరిత్ర కూడా గొప్పగా చెప్పుకునే జీవించాలన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని, విమర్శలు చేసే విదేశీయులకు భారత ఖ్యాతి, ఐక్యతను చాటాలని సూచించారు. భారతదేశంలో సెక్యులరిజం అనే పదం కేవలం ఒక వర్గానికి మాత్రమే అమలు అవుతోందని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ గడ్డపై రాముడిని చూసిన రామదాసు పుట్టిన గడ్డ పై మనం ఉన్నామన్నారు. యువత కాలక్షేపం చేయకుండా దేశం కోసం, ధర్మం కోసం, సమాజం కోసం పాటుపడాలని, అందుకు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలని, దాని ద్వారా పిల్లలు సంస్కారవంతులుగా తీర్చిదిద్దబడతారని, ధర్మాన్ని గౌరవించే ప్రతీ ఒక్కరిని మనం కూడా గౌరవించాల్సిందేనని రాధా మనోహర్ జీ స్పష్టం చేశారు. **వందలమందిని ఒక్కచోట చేర్చి పండుగ జరపడం విశేషం : ములుగు సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్**ములుగు జిల్లా కేంద్రంలో దసరా సందర్భంగా నిర్వహించిన రావణాసురవధ విశేషంగా ఆకట్టుకుందని, పండుగపూట ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేలాదిమంది కుటుంబాలను ఒకేచోట చేర్చి పండుగ జరుపుకోవడం సంతోషకరమని ములుగు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్ అన్నారు. ధర్మం కోసం చేసే కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంచి కోసం చేసే ప్రతీ పనిలో తాను పాలుపంచుకుంటానని పేర్కొన్నారు. ఈ సదర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు మల్లెపందిరి, నాగుపాము బుసలు కొట్టుట తదితర కార్యక్రమాలు అలరించాయి. అనంతరం శ్రీ రాధామనరోహర్ దాస్ స్వామీజీ, సీనియర్ సివిల్ జడ్జి తదితరులు రావణ బొమ్మకు నిప్పు పెట్టారు. ఈ కార్యక్రమంలో స్వాగత నిర్మాణ సమితి సభ్యులు కన్నోజు సునీల్, చెలుమల్ల రాజేందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్, సుంకరి రవీందర్, గంగిశెట్టి శ్రీనివాస్, పెట్టెం రాజు, ఇమ్మడి రమేష్, వాంకుడోతు జ్యోతి, కర్ర రాజేందర్ రెడ్డి, కొత్తపల్లి బాబురావు, కొమరవెల్లి హరినాథ్, గండ్రకోట రవీందర్, సానికొమ్ము వినీత్ రెడ్డి, తోకల నందన్, పెట్టెం రాజేందర్, ఎలగందుల మోహన్, రుద్రోజు ఆనందాచారి, రాము, సిరికొండ వెంకన్న, నల్లా దిలీప్, గౌతం, ఏర్ల వెంకన్న, బానోతు సందీప్, కొండి రవీందర్, చల్లగొండ పద్మాకర్ రెడ్డి, బద్ధం సుదర్శన్ రెడ్డి, నూక శిశ శంకర్, గండ్రత్ శ్రీధర్, సముద్రాల రఘు, సినీ గేయ రచయిత పూర్ణాచారి, ఉత్సవ కమిటీ సభ్యులు గందె రాజు, దిడ్డి రాజ్ కుమార్, అనుముల సురేష్, కొడిపాక మహేందర్, నూనె శ్రీనాథ్, సిద్దూ, బాషబోయిన మహేందర్, మేకల సంపత్, ఆర్.శివాజీ, చంటి, ఎ.శ్రీహరి, గణేష్ లాల్, చంద్రారెడ్డి, కారుపోతుల తేజస్విని, గాదం దేవేందర్, గండ్ర కోట విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకోర్పోల్ గ్రామంలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు

**- కొయ్యడ సుధాకర్ తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం**







**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్పోల్ గ్రామంలో విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. హనుమాన్ పూజ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ బొడ్రాయి దగ్గర సొరకాయ కట్ చేయడం,అదేవిధంగా జమ్మి పూజా కార్యక్రమంలో చిన్న కొర్పోల్ గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ మరియు పెద్దలు, గ్రామ సభ్యులు యువత ఆనంద ఉత్సాహాలతో అందరూ జమ్మి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు నాయకులు కర్ర వెంకటరెడ్డి మాజీ సర్పంచ్, గై సంపత్ కుమార్, గంగపురి చంద్రమౌళి, చింతల వేణుగోపాల్, పిట్టల సాంబయ్య ఆర్ ఐ గీసుగొండ, చింతల రవికుమార్, పులి శ్రీనివాస్ గౌడ్, తొగరు వెంకన్న, తొగరు రాజు, గజ్జల పెద్ద సంపత్, ఆత్మకూరు శ్రీనివాస్, ఎల్ ఐ సి, పులి రాంబాబు, భూక్య హరిలాల్, గూగుల్ శ్రీనివాస్, కొయ్యడ రాజు, రూకెందర్, సూర్యం,చిన్న కొర్పోల్ గ్రామం కారోబార్ పిట్టల రాజకుమార్. కొయ్యడ అనిల్ కుమార్ , చత్రపతి, సహదేవ్ పాత తండా యువత పాల్గొన్నారు.

# గాంధీ జయంతి, దసరా వేడుకలు

**● వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో...**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 3:** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని బాలికల పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా గాంధీ జయంతి వేడుకలను చిధిరాల. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు.గౌరీశంకర్, బిజ్జల.అనిల్, కుమార్, తాటికొండ.సదాశివ,ఇమ్మడి రాంబాబు సి.హెచ్ రాము. గోపారపు నిరంజన్ మొదలగు వారు పాల్గొన్నారు. నవీన్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం తెల్లదొరల నుంచి అహింసా మార్గంలో సత్య మేవ జయతే తెల్ల దొరల నుండి భారత దేశాని కి స్వాతంత్ర్యం కోసం పోరాడి భారత జాతిని ఏకతాటిపై నిలిపి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. మరియొక కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం విజయదశమి సందర్భంగా దసరా వేడుకలను నిర్వహించినారు. దసరా వేడుకలలోజమ్మి చెట్టుకు పూజ చేసి జమ్మి పత్రి నీ అందరికి ఇచ్చినారు . కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు,తమ్మీ. రమేష్,ఇమ్మడి .రాంబాబు,వజినపల్లి. శ్రీనివాస్ పాల్గొని దసరా ఉత్సవాలను,జరుపుకున్నారు. దసరా ఉత్సవ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన పర్వదినం విజయదశమి అని అన్నారు. విజయదశమి సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని జమ్మి చెట్టుకు పూజ చేసి కోరుకున్నట్లు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు

**● లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ ● దాత అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నర్సయ్య సుమారు రూ.15 వేల వ్యయంతో..**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 3:** తొర్రూర్ నుండి బొడ్లాడ వెళ్లే రహదారి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. రహదారి మధ్యలో గుంటలు ఏర్పడి వాహనాలు నడపడం కష్టంగా మారింది.ఈ పరిస్థితిని గమనించిన లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ముందుకు వచ్చారు. సుమారు రూ.15 వేల వ్యయంతో రహదారి మరమ్మతు పనులు చేపట్టి, ప్రయాణికులకు ఊరట కలిగించారు.ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ దామెర సరేష్ మాట్లాడుతూ...ఎక్కడ అవసరం ఉంటే అక్కడ వెంటనే స్పందించి సేవా భావాన్ని చాటుతున్న డా. రామ నర్సయ్య సేవా తత్వం అభినందనీయం.రోడ్డు మరమ్మత్తులు చేపట్టడం ఇది రెండవసారి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయంలో జమ్మి పూజలో పాల్గొన్న భక్తులు

**● ఆలయాల్లో ఘనంగా విజయదశమి వేడుకలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 3:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉన్న ఆలయాల్లో గురువారం విజయదశమి సందర్భంగా ఘనంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు ఆలయంలో ఉదయం 10 గంటలకు, ఆల్ అర్చకులు ఆరుట్ల శ్రీకాంత్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఉన్న జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శమీ శమీయితే పాపం శమీ శత్రు వినాశనం అర్జునస్య ధనుర్ధారి రామస్య ప్రియదర్శని అంటూ కాగితాలపై లిఖింప చేసి తమ కోరికలను నివేదిస్తూ జమ్మి చెట్టు పై దసరాలను ఉంచి పూజ చేశారు అనంతరం ఆలయంలో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించి వచ్చిన భక్తులకు జమ్మి ఆకులు అందజేసి ఆశీస్సులు తెలిపారు. సాయంత్రం కృష్ణ మందిరంలో జమ్మి పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వాహకులు డాక్టర్ కే రాజేందర్రెడ్డి, గీతారెడ్డి తమ్మెర లక్ష్మీ నరసింహారావుమల్యాల వెంకటేశ్వరరావు డాక్టర్ యాదగిరి రెడ్డి పి,కిరణ్ కుమార్ ఉపేందర్ నాల్ల కృష్ణమూర్తి, టి వెంకట్ రెడ్డి ఇమ్మడి రాంబాబు, బోనగిరి శంకర్, తమ్మి రమేష్, ప్రసూన విజయలక్ష్మి అనురాధ మురళీకృష్ణ మందిరంలో నిర్వాహకులు మోహన్ రెడ్డి రమేష్ జమున రఘుపతి రుద్రదేవ్, భక్తులు పాల్గొన్నారు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు

# ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌ను కలిసి టిఆర్ఎస్ పార్టీ నాయకులు

**ఎమ్మెల్సీకి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మోత్కూల గూడ గ్రామస్తులు**



**తొలి అక్షరం/నందిగామ,అక్టోబర్ 03:** నందిగామ మండలం, మోత్కూల గూడ గ్రామ ప్రజలు గురువారం సాయంత్రం విజయదశమి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... విజయదశమి పండుగ అధర్మంపై ధర్మం సాధించిన విజయమే అని, అలాంటి ధైర్యాన్ని, స్ఫూర్తిని ప్రతి ఒక్కరి జీవితంలో నిలిపేలా ఎమ్మెల్సీ చేస్తున్న ప్రజా సేవలు విశేషమని అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ ఎల్లప్పుడూ ముందుంటారని వారు తెపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఎమ్మెల్సీతో స్నేహపూర్వకంగా కలసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యేకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మోత్కూల గూడ గ్రామస్తులు



**తొలి అక్షరం/నందిగామ,అక్టోబర్ 03:** నందిగామ మండలం, మోత్కూల గూడ గ్రామ ప్రజలు గురువారం ఉదయం విజయదశమి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... విజయదశమి పండుగ అసత్యంపై సత్యం గెలుపునకు ప్రతీక అని, అలాంటి ధైర్యాన్ని, స్ఫూర్తిని ప్రతి ఒక్కరి జీవితంలో నిలిపేలా ఎమ్మెల్యే చేస్తున్న ప్రజా సేవలు విశేషమని అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే శంకర్ ఎల్లప్పుడూ ముందుంటారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుమార్,మహేందర్, రామస్వామి, నరసింహులు, శంకర్, హరి తదితరులు పాల్గొని ఎమ్మెల్యేతో స్నేహపూర్వకంగా కలసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీకి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కొందుర్గు మండల యువ నాయకులు బోయ ప్రశాంత్, కొందుర్గు మండల టిఆర్ఎస్ నాయకులు





**తొలి అక్షరం/కొందుర్గు,అక్టోబర్ 03:** కొందుర్గు మండలం, గ్రామ ప్రజలు శుక్రవారం సాయంత్రం విజయదశమి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల ప్రజలు మాట్లాడుతూ... విజయదశమి పండుగ అధర్మంపై ధర్మం సాధించిన విజయమే అని, అలాంటి ధైర్యాన్ని, స్ఫూర్తిని ప్రతి ఒక్కరి జీవితంలో నిలిపేలా ఎమ్మెల్సీ చేస్తున్న ప్రజా సేవలు విశేషమని అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ ఎల్లప్పుడూ ముందుంటారని వారు తెపారు.కొందుర్గ్ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ ,మహదేవపూర్ రవిందర్ రెడ్డి ,పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,షాద్ నగర్ టిఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్, మధు సుధన్ రెడ్డి,ఉమ్మెంత్యాల సర్పంచి నర్సింలు ,తంగెళ్లపల్లి పెరుమాల్ రెడ్డి,ప్రవీణ్ ,నగేశ్ ,బలరాజ్, ఉమ్మెంత్యాల,కబీరు కృష్ణ ,శివకుమార్ ,శ్రీకంత్ స్నేహపూర్వకంగా కలసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**● కొందుర్గు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు ● హాజరైన కొందుర్గు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఫయుం, షాద్ నగర్ మార్కెట్ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం**



**తొలి అక్షరం/కొందుర్గు,అక్టోబర్ 03:** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం హజ్రత్ సయ్యద్ మంజిల్ రహమతుల్లా దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు షాద్ నగర్ నియోజకవర్గ కొందుర్గు మండల ప్రజలు రైతులు సుఖంగా జీవించాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థన చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం పులుసు మాజీ సర్పంచ్ జహంగీర్ స్టార్ మొబైల్ ఇసాక్ షాహి యూసుఫ్ ఇస్మాయిల్ మెహరాజ్ మతిన్ హర్షద్ యూనివర్స్ ఐదర్ గోరి లయిక్ హలీం పాల్గొన్నారు.



# ఇనుగుర్తి మండలంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా

**- విగ్రహ దాత నరేడ్ల వెంకన్న, పద్మ దంపతులు, ఉమ, శ్రీనివాస్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 3:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ప్రాంగణంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తి భావాలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు శాస్త్రోక్త పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని అర్చించారు. దేవాలయ ప్రాంగణం మంగళధ్వనులతో, భక్తుల కోలాహలంతో మార్మోగింది.ఈ సందర్భంగా విగ్రహ దాత నరేడ్ల వెంకన్న, పద్మ దంపతులు, కూతురు ఉమ, శ్రీనివాస్ మాట్లాడుతూ – "దుర్గామాత కటాక్షంతో గ్రామంలో శాంతి, సంపదలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, అమ్మవారిని దర్శించుకుని నవరాత్రి ఉత్సవాల ఆనందాన్ని పంచుకున్నారు.


# ఆయుధ పూజాలో మంత్రి సీతక్క



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 03:**ములుగు జిల్లా కేంద్రం లోని క్యాంపు కార్యాలయంలో గురువారం విజయదశమిని పురస్కరించుకొని ఆయుధ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొన్నారు. విజయదశమి ప్రజలకు విజయాన్ని, శుభాలను కలిగించాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు

# ఉత్తమ సేవలందిస్తున్న తొలి అక్షరం విలేకరి నోముల శంకర్

**- దొంతర బోయిన దైవదినం దంపతులు మాజీ ఇండియన్ ఆర్మీ సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 3:**రామన్నపేట మండలం నీర్నెముల గ్రామవాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు దొంతరబోయిన దైవాధీనం, ధర్మావతి, నవీన్ కుమార్, దివ్యశ్రీ వారి కటుంబసభ్యుల సమేతంగా విజయదశమి సందర్భంగారామన్నపేట మండలం తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్‌నీ సత్కరించారు. ప్రభుత్వ పథకాలు మూల మూలనా,వాడ వాడాలా ప్రచారము చేసి నిధులు సరియైన లబ్ధిధారులు వినియోగించు కునే విధంగా ప్రధాన వార్త లసేకరణ కు వారి సేవలు అమూల్యమని కొనియాడారు

# 16 క్వింటాల నల్ల బెల్లం పట్టివేత: ఎస్సై సురేష్

**తొలి అక్షరం/నరసింహుల పేట అక్టోబర్ 3:** పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేయుచుండగా బోడుకా తండా సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన 16.5 క్వింటాల నల్ల బెల్లం మరియు 50 కేజీల పట్టికను స్వాధీనపరచుకొని వివరాలు తెలుసుకొని బాదావత్ చొక్లా మరియు గుగులోతు రాజేష్ అను ఇద్దరిపై పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో కొన్ని గ్రామాలలో గుడుంబా నల్ల బెల్లం పట్టిక కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారు చేస్తే బెల్లం అమ్మిన వారి సమాచారం మాకు అందించాలని ఆయన తెలిపారు

# ఆచారి రవీంద్రుడు.. జాతీయ సమీక్షకు ఆహ్వానితుడు..

**తమిళనాడు రాష్ట్ర సెంట్రల్ యూనివర్సిటీకి షాద్ నగర్ అర్థశాస్త్ర అధ్యాపకుడు రవీందర్ రెడ్డికి ఆహ్వానం.**

**వివిధ అంశాలపై సమీక్షలో చర్చలు..**

**హర్షం వ్యక్తం చేస్తున్న సహ అధ్యాపకులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 03:** జాతీయ స్థాయిలో ఓ అంశంపై సమీక్ష నిర్వహించాలంటే మేధావులు కావాలి.. ఆచార్యులు ముందుకు రావాలి.. అలాంటి ఓ అరుదైన అవకాశం షాద్ నగర్ అర్థశాస్త్ర అధ్యాపకుడు రవీందర్ రెడ్డిని వరించింది. తమిళనాడు రాష్ట్ర సెంట్రల్ యూనివర్సిటీలో ఐసిఎస్.ఎస్.ఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్) స్కాలర్షిప్ తో ఈ నెల 9, 10 తేదీల్లో చెన్నైలో సెంట్రల్ యూనివర్సిటీలో జరిగే జాతీయ కాన్ఫరెన్స్ కు ఆయనకు అవకాశం అందింది. మీ కాన్ఫరెన్స్ ద్వారా క్లైమేట్ చేంజ్ అండ్ రెన్యువల్ ఎనర్జీ చినర్జరీస్ ఫర్ వికసిత్ భారత్ 2047 అనే అంశం మీద జరుగుతుందని ఆయన వివరించారు. మీ జాతీయ సమీక్షలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లను వారి వారి అనుభవాలపై, వారి వారి పరిశోధనలపై రాసిన అంశాలను ప్రసంగించే అవకాశాన్ని కల్పించారు. దీనిలోని ముఖ్య అంశాలను అక్కడ చెప్పడం జరుగుతుందని ఆయన వివరించారు. క్లైమేట్ చేంజ్ అండ్ ఇట్స్ ఇంపాక్ట్ ఆఫ్ ఇండియన్ ఎకానమీ అనే అంశం మీద పరిశోధన పత్రికను ప్రజెంట్ చేయబోతున్నానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అందులో ప్రస్తుతం వ్యవసాయ,



పారిశ్రామిక సేవా రంగాల అభివృద్ధిలో పర్యావరణ ప్రభావం, దాని నివారణకు సంబంధించిన అంశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం దేశంలోని 70% మంది అన్ని రంగాలలో వాతావరణ విపరీత మార్పులకు ఏదో ఒక విధంగా ఎఫెక్ట్ అవుతున్న తరుణంలో తాను రాసిన ఈ ఆర్టికల్ లో క్లైమేట్ చేంజ్ వల్ల భారతదేశం ఆర్థిక వ్యవస్థ ఎలా ప్రభావితం అవుతుంది అనే అంశాలను కాన్ఫరెన్స్లో తెలపబోతున్నానని వివరించారు. ఇంకా ఇతర పర్యావరణ సామాజిక అంశాల పట్ల పరిశోధనలకు అకాడమిక్ పరంగా ఎంతో ప్రోత్సాహం అంది వస్తుందని వివరించారు. ఇలాంటి పరిశోధనల కోసం మన ప్రాంతం నుంచి ఇంకా ఎంతో మంది దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి సంబంధించి అనుకూల వాతావరణ మార్పులు ఎక్కువగా సంభవించి శ్రామిక మైగ్రేషన్ అధికంగా ఉన్న జిల్లా నుంచి అవకాశాలు రావడం మంచి పరిశోధనలకు ప్రోత్సాహాన్ని అందించడం వెనుక పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## పుట్టిన ఊరు రుణం మరువలేనిది

**దొంతర బోయిన దైవ దినం కుటుంబ సభ్యులు**





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 3:** రామన్నపేట మండలం నిర్నెంల గ్రామానికి చెందిన మాజీ సైనిక అధికారి దొంతర బోయిన దైవ దినం కుటుంబ సభ్యులు గ్రామంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని వారికి ఆర్థిక సహాయం అందించినారు గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం దైవభక్తి కార్యక్రమం జరపడం చాలా గొప్ప విషయం అని ఆ దుర్గామాత సేవలు చేయడం ఎవరికైనా అదృష్టం కలిగి ఉండాలని నాడు తమ కుటుంబ సభ్యులు దేశ బార్డర్లో దేశ రక్షణ కోసం పోరాటం చేసిన ప్రతిమ నేడు దేశం మొత్తం ఆ అమ్మవారి ఆశీస్సులతో చల్లగా ఉండాలని కోరుకునే విధానం చాలా గొప్ప విషయమని తెలిపినారు గ్రామంలోని యువకులు ఆ దుర్గామాత దేవిని మనస్ఫూర్తిగా కొలవడం వారికి సహాయ సహకారాలు తమ కుటుంబ సభ్యులు అందజేయడం చాలా గొప్ప విషయం అని తాము చిరకాలం బతికుండే వరకు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసే వారికి ఎల్లవేళలా ప్రోత్సాహం కల్పిస్తామని దొంతర బోయిన కుటుంబ సభ్యులు తెలిపినారు

## ఘనంగా కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

- **శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 03:** రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం ఆగిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి జన్మదిన సందర్భంగా షాద్ నగర్ క్యాంప్ కార్యాలయంలో శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ సందర్భంగా కృష్ణారెడ్డిని పలువురు శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. కాంగ్రెస్ శ్రేణులు మీడియా ప్రతినిధులు తదితరులు కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,జంగ నర్సిం లు,గూడ వీరశం, హరినాద్ రెడ్డి,ఇబ్రహీం,శేఖర్ రెడ్డి ఖదీర్,సూర్య ప్రకాష్, ముబారక్ అలీ ఖాన్, రవితేజ, జగదీష్, పెంటయ్య, అశోక్,రవికుమార్ ముదిరాజ్, రాజేందర్ రెడ్డి,మసూద్ ఖాన్,షఫీద్దీన్, జంగారి రవి, మాధువలు యాదవ్, బాల గంగాధర్ తిలిక్,గంగమోని సత్తయ్య, దిలీప్, అర్జున్ లక్ష్మణ్ కిషోర్ యాదవ్ మహేందర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ నిమజ్జన వేడుకలు

- **దుర్గామాత వెళ్ళిరా అమ్మ**
- **దుర్గాదేవికి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు**







**తొలి అక్షరం/నరసింహుల పేట అక్టోబర్ 3:** మండలకేంద్రంలో గ్రామస్థుల సహాయ సహకారాలతో గ్రామంలోని పాత ఎస్ బీ ఐ బ్యాంకు వీధిలో లిటిల్ అండ్ యంగ్ డైనమిక్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించినట్లు అర్చకులు దాసరోజు పద్మయా చారి తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 22వ తేదీన ప్రారంభం అయ్యాయి.. అక్టోబర్ 2వ తేదీ గురువారం విజయదశమితో ముగుస్తుంది. మండపాలలో ప్రతిష్టించిన దుర్గమ్మ విగ్రహాలను కూడా నిమజ్జనం చేసి అమ్మవారికి వీడ్కోలు పలుకుతారు. కుటుంబంలో ఆనందం, శ్రేయస్సు కోసం ప్రార్థన చేస్తారు. ఈ దసరా నవరాత్రి పండుగ భక్తి, విశ్వాసం, నూతన శక్తితో జీవితాన్ని గడిపే విధంగా ప్రతి ఒక్కరినీ ప్రేరేపిస్తుంద పద్ధతి తెలుసుకోండి..నవరాత్రి తొమ్మిది రోజుల పాటు భక్తులతో పూజలను అందుకున్న దుర్గాదేవిని దసరా రోజున నిమజ్జనం చేస్తారు. ఇది నవరాత్రి ముగింపును సూచించే ఒక ప్రత్యేక కార్యక్రమం. తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రూపాల్లో దుర్గాదేవిని సంప్రదాయంగా పూజించిన తర్వాత.. దశమి తిథి రోజున విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. దసరానే విజయదశమి అని కూడా అంటారు. శుక్రవారం భక్తులు దుర్గాదేవి విగ్రహాలను, పూజ ప్రారంభంలో ఏర్పాటు చేసిన కలశాన్ని (ఘటస్థాపన) నిమజ్జనం చేస్తారు. దుర్గామ్మకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ.. వచ్చే ఏడాది తిరిగి రావాలని ప్రార్థిస్తారు.నెల్లికుదురు ఆకేర్ వాగులో దుర్గాదేవి మాత విగ్రహాన్ని నిమజ్జనం చేసినట్లు యూత్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు దాసరోజు నవీన్ కుమార్, రేఖ విజయ్, అనిల్, యసారపు సాయి, గిరి చరణ్, అరవిందస్వామి, తరుణ్, వినయ్, వెంకటేష్ శివ వినయ్ చరణ్ సజయ్ విజయ్ మనీ. శివ సాయి. రాహుల్

## పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు విజయదశమి శుభాకాంక్షలు

**- తెలియజేసిన బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 03:** విజయదశమి పండుగ సందర్భంగా మహబూబ్నగర్ ఎంపీ శ్రీమతి డికె అరుణమ్మ కి హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో వారి స్వగృహంలో విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వారితోపాటు బిజెపి నాయకులు ఇష్టాతి శ్రీనివాస్, విజయభాస్కర్ పసుల నరసింహా యాదవ్ శివారెడ్డి లక్ష్మి కాంత్ రెడ్డి మహేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మిద్దె గణేష్ బోయ శంకర్, కుమ్మరి మహేష్, అనిల్ కుమార్ గౌడ్,రంగన్న గౌడ్ కుడుముల బాలరాజ్, తిరుపతి, రాజు నాయక్,తదితరులు ఉన్నారు.

## షాద్ నగర్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు... 15 కేసులు నమోదు



**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 03:** షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లి రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పద వాహనాలను ఆపి పరీక్షించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 15 మందిపై కేసులు నమోదు చేశారు.ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం వలన ప్రమాదాలు జరిగి నిరపరాధుల ప్రాణాలు బలైపోతున్నాయని హెచ్చరించారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రానున్న రోజుల్లో ఇలాంటి ప్రత్యేక తనిఖీలు మరింత కఠినంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్పీఆర్డి పోరాట ఫలితమే వేతనాల పెంపు

**నైబర్ హుడ్ సెంటర్స్ సిబ్బందికి వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ**

**ఎన్పీఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 03:** నైబర్ హుడ్ సెంటర్స్ సిబ్బందికి వేతనాలు పెంపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) దశల వారీ పోరాటాల ఫలితం అని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగరెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా క్రాంతి పథకం (ఎస్ ఈ ఆర్ పి) ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్స్ సిబ్బందికి వేతనాలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ఎన్పీఆర్డి తెలంగాణ రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది.2024 నుండి (ఎస్ ఈ ఆర్ పి) ఆధ్వర్యంలో వేతనాల పెంపు, (హచ్ ఆర్)పాలసీ అమలు, రెగ్యులరైజేషన్ కోసం పలు ఆందోళనలు జరిగాయి.(ఎస్ ఈ ఆర్ పి) పరిధిలో 225 మంది సిబ్బంది కార్యకర్తలు, ఎర్లీ ఇంటర్వెన్షన్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (సీఆర్ పి ఎస్), ఆయాలు, రిహబిలిటేషన్ ప్రొఫెషనల్స్ అతి తక్కువ వేతనాలతో 15 ఏళ్లకు పైగా పనిచేస్తున్నారు.గత ప్రభుత్వంలో SERP సిబ్బందిని రెగ్యులరైజ్ చేసినప్పటికీ, (ఎన్ హెచ్ సి) సిబ్బందిని పట్టించుకోలేదని విమర్శలు వచ్చాయి.2025 ఫిబ్రవరి 25న (ఎన్ పి ఆర్ డి) మరియు(ఎన్ హెచ్ సి) యూనియన్ నేతలు, మంత్రి సీతక్క,(ఎస్ ఈ ఆర్ పి)సీఈఓ, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్లతో సమావేశమై వేతనాలపై చర్చలు జరిపారు. కార్యకర్తలకు 5,000 నుండి 13,650,CRP లు 5,000 నుండి 13,650,ఆయాలులకు4,000 నుండి 7,800,రిహాబిలిటేషన్ ప్రొఫెషనల్స్ 21,000 నుండి 36,000 వేతనాల పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు.2025 ఏప్రిల్ నుండి అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పెండింగ్ వేతనాలను అక్టోబర్లో ఏరియర్స్తో కలిపి చెల్లించాలని ఆదేశించారు. వేతనాల పెంపు ఎన్పీఆర్డి పట్టుదలతో సాధించిన విజయమే. కానీ, ఇది ఆరంభం మాత్రమే.(అహ్ఆర్) పాలసీ అమలు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు కోసం మరింత ఐక్యంగా పోరాడాలి. హక్కుల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎన్పీఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భుజంగ రెడ్డి పిలుపునిచ్చారు.

## వలిగొండకు మాజీ mla శేఖర్ రెడ్డి రాక



**తొలి అక్షరం/వలిగొండ అక్టోబర్, 03:** శనివారం రోజున ఉదయం 11-00 గంటలకు వలిగొండ పట్టణ కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ నందు వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించబడును ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాలి గౌరవ పైళ్ళ శేఖర్ రెడ్డి భువనగిరి మాజీ శాసనసభ్యులు కంచర్ల రామకృష్ణారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విచ్చేయుచున్నారు కావున రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము తుమ్మల వెంకట్ రెడ్డి వలిగొండ మండలం brs అధ్యక్షులు.

# మీరు త్వరగా కోలుకోవాలి

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్**

**మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లును పరామర్శించిన సయ్యద్ సాదిక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 03:** సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు వెళ్లి తిరిగి వస్తుండగా మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయనకు గాయాలయ్యాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నేత సయ్యద్ సాదిక్ శుక్రవారం పాలమూరు కేంద్రంలో స్థానిక డిఎస్పి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా కలుసుకొని క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆ అల్లా తో ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎంత జాగ్రత్తగా ఉండాలని ప్రతి సమయం ప్రజల రక్షణ కోసమే పని చేస్తున్నా పోలీసులు తమ సొంత రక్షణ కూడా చూసుకోవాలని సమాజానికి అండగా నిలబడే పోలీస్ శాఖకు తాము కూడా అండగా ఉంటామని స్పష్ట చేశారు. డి.ఎస్.పి వెంకటేశ్వర్లు ఎంతో మంచి పేరు సంపాదించాలని అలాంటి వ్యక్తికి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరగడం ఎంతో బాధను కలిగించిందని సయ్యద్ సాదిక్ తెలిపారు. ఇదిలా ఉండగాడీఎస్పీ వెంకటేశ్వర్లు తన పోలీస్ ఇన్నోవా వాహనంలో సీఎం పర్యటన ముగించుకొని మహబూబ్‌నగర్‌కు వస్తున్న క్రమంలో జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామం సమీపంలో మరో వాహనం ఢీకొట్టింది.ఇన్నోవా కారు ముందుభాగం డ్యామేజ్ అయ్యింది. కారులో గాయాలతో ఉన్న డీఎస్పీని, ఆయన డ్రైవర్‌ను వెంటనే మహబూబ్‌నగర్ ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించిన విషయం విధితమే.

## స్వగ్రామంలో దసరా వేడుకల్లో మంత్రి సీతక్క

**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 03:** రాష్ట్ర మంత్రి సీతక్క తన స్వగ్రామమైన ములుగు మండలం జగ్గన్నపేటలో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్నారు. తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న మంత్రి కుటుంబ సభ్యులు గ్రామస్థులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. చిన్ననాటి మిత్రులను కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఊరంతా కలియతిరిగి గ్రామస్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు



# నిరుపేద వృద్ధురాలికి ఇల్లు కట్టి ఇచ్చిన మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి

**● చటాన్ పల్లిలో నిరుపేద కొత్త ఇంటికి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 03:** గూడు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద అనాథ వృద్ధురాలికి సొంత ఇంటిని కట్టి ఇచ్చి తన ఔదార్యాన్ని చాటాడు మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి. పురపాలిక పరిధిలోని చట్టం పరిధిలో ఉంటున్న వృద్ధురాలు కొత్త నా సొంత ఇంటి తో ఇల్లు కట్టి ఇచ్చాడు. మీ ఇద్దరి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ప్రారంభించడంతోపాటు దసరా పండుగ చేసుకోమని చెబుతూ వృద్ధురాలికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మానవతా దృక్పథంతో నగదు బహుమతి అందించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి ఇలాంటి ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం కూడా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇస్తుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేక అవస్థలు పడుతున్న వృద్ధురాలు చూసి తన వంతు సహకారాన్ని అందించానని వెల్లడించారు. కార్యక్రమంలో నేతలు అగునూరు విశ్వం పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి గ్రామంలో రావణాసుర వధ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమ్మి గౌడ్ చిలువేరు





**తొలి అక్షరం/కేసముద్రం అక్టోబర్ 3:** కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ అనుబంధంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా యువత గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్రం మున్సిపాలిటీలోని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై ఈ ఉత్సవాలలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ...చెడు సంహారం పై మంచి సాధించి రాక్షస సంహారాన్ని చేదించి నరకాసురుణ్ణి వదించినటువంటి ఈ దసరా ఉత్సవాలకు ఉప్పరపల్లి యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు నన్ను ఆహ్వానించి మీ కుటుంబ సభ్యునిగా భావించి మీతోపాటు భాగస్వామిని చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచి వారికి కృతజ్ఞతలు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో...గ్రామ పెద్దలు బండారు దయాకర్,తండ వెంకన్న, పలుస వెంకన్న,పోలేపాక ఉప్పలయ్య,చింత నాగేశ్వర్ రావు,రమేష్,యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్,రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర్ణ చారి, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమాకుల రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్, ఎండి షబ్బీర్, ప్రవీణ్, శ్రీకాంత్, గంట రవి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో చదువుకోవడానికి స్టడీ హాల్ ఒక మంచి అవకాశం

**ఎస్వీఆర్ స్టడీ హాల్ ప్రారంభోత్సవం**

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 03:** విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టడానికి,ఒత్తిడి తగ్గించుకోవడానికి,తమ అధ్యయనాలను మెరుగుపరుచుకోవడానికి స్టడీ హాల్ ని ఉపయోగించుకోవాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో రవీందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్వీఆర్ స్టడీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్టిసి కాలనీ మాజీ కౌన్సిలర్ బీఎస్ సుధీర్,మాజీ కౌన్సిలర్లు రేటికల్ నంధీశ్వర్,ఈశ్వర్ రాజు,వెంకట్రాంరెడ్డి,కానుగు అనంతయ్య,బచ్చలి నరసింహ,మానస యాదగిరి నాయకులు సుమదిర్ బబ్లు,బంక్ శ్రీనివాస్ రెడ్డి,నిజాం,నరేష్, మల్లేష్,సంతోష్ యాదవ్,రఘు,అజ్జు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తికి దసరా శుభాకాంక్షలు

**తెలిపిన బొక్క మాధవరెడ్డి రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు రామన్నపేట**

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 3:**రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల నాయకులు రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు లు చిరుమర్తి లింగయ్యను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపినారుఅనంతరం మాధవరెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లు గ్రామంలో టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి చిరుమర్తి లింగన్న కానుకగా ఇస్తానని తెలిపినారు



# మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను సన్మానించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**● ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 03:** మాజీ హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని ఆయనను సన్మానించారు. అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ అలయ్ బలయ్ కార్యక్రమం రాజకీయ పార్టీలకు అతీతంగా అందరినీ కలిపే వేదికగా నిలుస్తోందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రత్యేకతలు, సంప్రదాయాలు, సంస్కృతిని ఉట్టిపడేలా ఈ వేడుకలో కార్యక్రమాలు నిర్వహించటం విశేషమని ఆయన పేర్కొన్నారు.

# దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలని కాపాడుకున్నటువంటి నాయకులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి

**● భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 03:**మాజీమంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెసు పార్టీకీ విధేయుడిగా ఉండి దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలని కాపాడుకున్నటువంటి నాయకుడు రామిరెడ్డి దామోదర్ రెడ్డి.ఆయన మరణం వార్త విని దిగ్భ్రాంతి చెందాను.మరణ వార్త విన్న వెంటనే వారి కుమారుడు సర్వోత్తమ రెడ్డితో మాట్లాడాను. ఐక్యరాజ్యసమితిలో ముఖ్యమైన కార్యక్రమాలు ఉండటం వల్ల అమెరికా వచ్చాను.దామోదర్ రెడ్డి అంతిమయాత్రకు రాలేక పోతున్నందుకు చింతిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీకే కాదు యావత్తు తెలుగు రాష్ట్రాల్లో కూడా యువతరానికి ఒక ఆదర్శవంతమైన వ్యక్తి దామోదర్ రెడ్డి.రానున్న రోజుల్లో మన మందరం,మాలాంటి నాయకులు ఆయన విదేయతను సమయస్ఫూర్తిని,ఓపికను చూసి మనం చాలా నేర్చుకోవాలి. తుంగుతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరిని కాపాడుకుని ముందుకు వచ్చిన వ్యక్తి దామోదర్ రెడ్డి. అటువంటి వ్యక్తి మరణం పార్టీకి తీవ్రమైన నష్టం.ముఖ్యంగా ఈ తరానికి దిక్సూచిగా ఉండాల్సిన నాయకుడిని కోల్పోవడాన్నీ మేమందరం చింతిస్తున్నాం అని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

# అన్నదానం మహాదానం

**● కాంగ్రెస్ నాయకులు నాగటి ఉపేందర్**

**● రామన్నపేట కాలనీలోని అయ్యప్పలకు కైకొండాయిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం**

**తొలి అక్షరం/ఖమ్మం అక్టంబర్ 3 :** అన్నదానం మహాదానం అని కాంగ్రెస్ నాయకులు నాగటి ఉపేందర్ అన్నారు. ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటకాలనీలో శుక్రవారం అయ్యప్పలు మాలధారణ చేశారు. మాలధారణ తొలిరోజు పురస్కరించుకుని రామన్నపేట కాలనీలోని బొమ్మస్వామి గుడిలో గొలుసుల తిరుమలరావు గురుస్వామి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ డివిజన్ కైకొండాయిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నాగటి ఉపేందర్ మాట్లాడుతూ... అయ్యప్ప మాలధారణ అనేది భక్తి, నియమాలు, శుద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భక్తులు స్వామి నియమాలు పాటించి విజయవంతంగా దైవ దర్శనానికి వెళ్లాలని ఆకాంక్షించారు.

# సిపిఐ సన్నాహాక సమావేశాన్ని జయప్రదం చేయండి

**● సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా**




**తొలి అక్షరం/ఖమ్మం అక్టంబర్ 3 :** భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత ముగింపు సభను పురస్కరించుకుని ఈనెల 5న ఖమ్మంలో జరిగే ఆహ్వాన సంఘ సన్నాహాక సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి సమావేశం శుక్రవారం ఏనుగు గాంధీ అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో జానిమియా మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ముగింపు వేడుక డిసెంబర్ 26న జరగనుందని ఈ వేడుకకు సంబంధించి 5న జరిగే ఆహ్వాన సంఘ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా, అతిథులుగా బినయ్ విశ్వం, కె నారాయణ, అజీజ్ పాషా, పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకటరెడ్డి లతో పాటూ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన ప్రముఖ ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఖమ్మం నగరం నుంచి పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు హాజరై ఆహ్వాన సంఘ సన్నాహాక సమావేశాన్ని జయప్రదం చేయాలని జానిమియా కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏరియా కార్యదర్శులు వరదా నర్సింహారావు, నూనె శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ లో దుర్గ మాతా ఘనంగా శోభా యాత్ర



**తొలి అక్షరం/వలిగొండ, అక్టోబర్, 03:** శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గామాతను ఏర్పాటు చేయడం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈరోజు వలిగొండ పట్టణ పుర ప్రముఖ వీధుల గుండా ఘనంగా శోభాయాత్ర చేయడం జరిగింది వలిగొండ పట్టణ ప్రజలు భక్తులు శివాజీ యువజన సంఘం సభ్యులు బచ్చు శ్రీనివాస్, మైసోలా రామ్ నర్స్, మత్స్యగిరి, బోలో సుదర్శన్, దయాకర్, మాటూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# నీర్నంల గ్రామంలో ఘనంగా దసరా సంబరాలు

**ఐక్యమత్యంతో ఆనందంతో ముందుకు సాగిన గ్రామ ప్రజలు**





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 3:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగినవి గ్రామ ప్రజలు ఐక్యమత్యంతో ముందుకు సాగినారు బ్రహ్మశ్రీ సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ తమ యొక్క దేశభక్తిని చాటుకున్నారు అనంతరం గ్రామ ప్రజలు అందరూ జమ్మి చెట్టు వైపు తమ కోరికలను తెలియజేయుటకు ముందుకు సాగినారు భక్తి పాటలతో ఆటపాటలతో తమ యొక్క కోరికలను మనస్ఫూర్తిగా ఆ యొక్క పూర్వికులను భక్తి పారవశ్యంలో కొలుస్తూ జమ్మి చెట్టు వద్దకు చేరుకొని తమ యొక్క కోరికలను ఆ జమ్మి చెట్టు వద్ద తెలుపుతూ ఆ జమ్మి ఆకులతో అలా కార్యక్రమాలు గ్రామ ప్రజలు అందరూ తెలుపుతూ ముందుకు సాగినారు. గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దసరా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు



**తొలి అక్షరం/రామన్నపేట,అక్టోబర్ 3:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బోగారం కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కోలాట బృందానికి చీరలు బహుకరించిన సాల్వేర్ అశోక్

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 3:**రామన్నపేట పట్టణ కేంద్రంలోని చెన్నెకేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద కోలాట బృందానికి చీరలు అందించినందుకు సాల్వేరు అశోక్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు. సాల్వేరు అశోక్ మాట్లాడుతూ... దుర్గాదేవి ఆశీస్సులు పట్టణంపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.

